بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Full Text of Friday Sermon Hazrat Khalifatul Masih V, 16 Oct 2026 (Telugu)

# అల్లాహ్ తఆలాను నమ్ముకొనుట గురించి
# మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితం ఆధారంగా గొప్ప ఆదర్శం

**హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 16.10.2026 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సాద్ అధ్యాయపు 87వ సూక్తిని పఠించి దాని అనువాదాన్ని ఇట్లు వినిపించారు. నీవు ఇట్లనుము. ఈ ప్రచారముపై మీ నుండి ఎట్టి ప్రతిఫలాన్ని ఆశించను, నటించుట నాకు అలవాటు లేదు. ఈ సూక్తితో అల్లాహ్ తఆలా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ప్రజలకు ఈ ప్రకటన చేయిస్తున్నాడు: నేను మీకు అల్లాహ్ తఆలా సందేశాన్ని అందిస్తున్నాను, మంచి మార్గాలను చూపుతున్నాను, ఇది కేవలం మీ ఇహ, పర లోకాలను చక్కదిద్దడానికి, మీ మేలు కోసమే. ఈ పనికి బదులుగా మీ నుండి నాకు ఎలాంటి ప్రతిఫలమూ అక్కర్లేదు, దాని అవసరమూ లేదు. దీని ప్రతిఫలం నాకు సమస్త నిధులకు యజమాని అయిన (అల్లాహ్) నుండి లభిస్తుంది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్ల జీవితం ఈ విధమైన కృత్రిమ ఆడంబరాలకు దూరంగా ఉండేది. జీవితంలో ఆడంబరాలు లేనప్పుడు లౌకిక కోరికలు ఉండవు, అవసరమైన వస్తువులను అల్లాహ్ తఆలా స్వయంగా సమకూరుస్తాడు. మిమ్మల్ని మీరు సాదాసీదాగా ఉంచుకోండి, ఆడంబరాల నుండి దూరం చేసు కోండని విశ్వాసులకు కూడా ఇదే హితవు చెప్పబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారని హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) ఉల్లేఖించారు: నివసించడానికి ఒక ఇల్లు ఉండటం, శరీరాన్ని కప్పుకోవడానికి తగినన్ని బట్టలు ఉండటం, తినడానికి ఎండిన రొట్టె, నీరు ఉండటం మినహా ఆదం సంతతికి మరో విషయాల పైనా ప్రత్యేక హక్కు లేదు. నిజానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన స్వంత జీవిత స్థితిని, తన జీవన విధానాన్ని వివరిస్తూ నాకు ఎలాంటి ఆడంబరాల అవసరం లేదని తెలియజేస్తున్నారు. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేదలను ప్రేమించండని ప్రవచించారు. ఇంకా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా తన ప్రార్థనలో ఇలా అంటుండగా తాను విన్నానని హజ్రత్ అబూ సఈద్ ఖుద్రీ (రజి) తెలిపారు. ఓ అల్లాహ్! నన్ను పేదల వలె జీవింపజేయి, పేదల వలె మరణింపజేయి, పేదవారి సమూహంలోనే ప్రళయ దినమున నన్ను లేపుము.

హజ్రత్ అబూ ఉమామా (రజి) ఉల్లేఖనం మేరకు అనుచరులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో ప్రాపంచిక విషయాల గురించి ప్రస్తావించినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సార్లు వారిని ఉద్దేశించి ఇలా దృష్టిని ఆకర్షించారు. మీరు వినడం లేదా? నిశ్చయంగా సాధారణ జీవనం విశ్వాసంలో భాగం, నిశ్చయంగా సాధారణ జీవనం విశ్వాసంలో భాగం. హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (రజి) ఉల్లేఖనం మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు. ఎవరైతే విశ్వాసై ఉండి, నిరుపేదగా ఉండి, ఇతరుల ముందు చేయి చాచకుండా ఉండేవాడుగా, కుటుంబ భారం మోసేవాడుగా ఉంటాడో, అలాంటి తన దాసున్ని అల్లాహ్ నిశ్చయంగా ప్రేమిస్తాడు. మనిషి సాధారణ జీవనం, సంతృప్తి కలిగి ఉన్నప్పుడే ఇతరుల ముందు అడుగకుండా ఉండగలడు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఉల్లేఖనం మేరకు వాలసదారుల లోని నిరుపేదలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ధనవంతుల గొప్పతనం గురించి ఫిర్యాదు చేశారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఒక శుభవార్తనిస్తూ, పేద విశ్వాసులు ధనవంతుల కంటే సగం రోజు అనగా ఐదు వందల సంవత్సరాలు ముందే స్వర్గంలో ప్రవేశిస్తారని తెలిపారు. హదీస్ కథకుడు మూసా ఈ సూక్తిని పఠించారు: మరియు నిశ్చయంగా నీ ప్రభువు వద్ద ఒక రోజు మీరు లెక్కించే దాని ప్రకారం వెయ్యి సంవత్సరాలతో సమానం. అనాగా సగం రోజు అంటే ఐదు వందల సంవత్సరాలు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దీని అర్థం మనుషులు చేతులు కట్టుకుని కూర్చుని ఎలాంటి పని చేయకుండా ఉండాలని కాదు, బదులుగా పూర్తి ఏకాగ్రతతో మరియు కష్టపడి పని చేయడం, సాదాసీదా జీవితం గడపడం, సంతృప్తి చెందడం, కృతజ్ఞతలు తెలియజేయడం ప్రతి విశ్వాసి లక్షణం. ఇది వారి విశ్వాసాన్ని మరింత పెంచుతుంది.

హ[జత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖిస్తూ ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నా భుజాన్ని పట్టుకుని ఇలా ప్రవచించారు: నీవు ప్రపంచంలో ఒక పరదేశిలా లేదా బాటసారిలా జీవించు. హ[జత్ ఇబ్న్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఇలా అనేవారు: నువ్వు సాయంత్రం అయితే ఉదయం కోసం ఎదురుచూడకు, మరియు ఉదయం అయితే సాయంత్రం కోసం ఎదురుచూడకు. నీ ఆరోగ్య కాలం నుండి అనారోగ్యం కోసం మరియు నీ జీవిత కాలం నుండి మరణం కోసం (సత్కార్యాల) సమిధలను సమకూర్చుకో.

హ[జత్ ఉమర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం వారు వేదికపై నిలబడి ఇలా అన్నారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి విన్నాను, వారిట్లు ప్రవచించేవారు: క్రైస్తవులు మరియమ్మ కుమారుడైన ఈసా విషయంలో అతిగా పొగిడి పొరపాటు పడినట్లుగా, నా విషయంలో అతిశయోక్తికి పాల్పడకండి. నేను అల్లాహ్ దాసున్ని మాత్రమే. కాబట్టి మీరు నన్ను అల్లాహ్ దాసుడు, అతని ప్రవక్త అని మాత్రమే అనండి. ముతరఫ్ తన తండ్రి నుండి ఉల్లేఖిస్తూ ఇట్లు తెలిపారు: మేము బనూ ఆమిర్ ప్రతినిధి బృందంతో కలిసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి మీరు మా నాయకుడని అన్నప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: నిజమైన నాయకుడు అల్లాహ్ మాత్రమే. తర్వాత మేము మీరు అందరికంటే శ్రేష్ఠులు, అత్యంత గొప్ప ఉపకారాలు చేసేవారని అన్నప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నారు: మీ మాటలు సాధారణంగా మాట్లాడండి. ఇలాంటి అనవసరమైన పొగడ్తలకు పోకండి, షైతాన్ మిమ్మల్ని ప్రేరేపించకుండా జాగ్రత్తపడండి. హ[జత్ రబీ బిన్త్ ముఅవ్విజ్ రజియల్లాహు అన్హా ఉల్లేఖిస్తూ ఇట్లు తెలిపారు: నా వివాహ వేడుకలో చిన్నారి బాలికలు డప్పు వాయిస్తూ బద్ర్ యుద్ధ వీరుల గుణగణాలను కీర్తిస్తున్నారు. వారిలో ఒక బాలిక రేపు ఏమి జరుగుతుందో కూడా చెప్పగల ప్రవక్త మా మధ్య ఉన్నా రని పాడింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ చిన్నారిని ఉద్దేశించి ఇలా అన్నారు: ఆ మాటను వదిలేయి, ముందు ఏ పాటలైతే పాడుతున్నావో వాటినే పాడుకుంటూ ఉండు. ఎక్కడైతే అనవసరమైన పొగడ్తలు మరియు అన్యారాధన వంటి అంశాలు తలెత్తాయో, అక్కడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే వాటిని వారించి, సవరించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇల్లు మరియు నివాస స్థలం ఎంత సాదాసీదాగా ఉండేదో ఈ క్రింది విధంగా వివరించబడింది: వలస తర్వాత మస్జిదె నబవీకి ఆనుకుని పది, పదిహేను అడుగుల విస్తీర్ణం గల చిన్న గది నిర్మించబడింది. దాని తలుపు మస్జిద్ లోపలికి తెరుచుకునేది, అక్కడి నుండే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ కొరకు బయలుదేరేవారు. హ[జత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు తమ సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకంలో మరియు చరిత్రలో వివరంగా పేర్కొన్నట్లుగా హ[జత్ హారిసహ్ బిన్ ను'మాన్ (రజి) గారికి మస్జిద్ పరిసర ప్రాంతాలలో అనేక ఇళ్లు ఉండేవి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం జరిగినప్పుడల్లా హారిస తన ఇళ్లలో ఒక ఇంటిని సమర్పించేవారు. చివరకు హారిస గారి ఇళ్లన్నీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వినియోగంలోకి వచ్చాయి. మొత్తం తొమ్మిది ఇళ్లు ఉండేవి, వాటిలోనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన జీవిత చివరి పదేళ్లు గడిపారు. హ[జత్ ఆయిషా (రజి) గదిలోనే వారి అంత్యక్రియలు జరిగి అక్కడే సమాధి చేయబడ్డారు. ఈ ఇళ్లు పచ్చి ఇటుకలు, మట్టి, ఖర్జూరపు ఆకులతో కట్టబడినవి. వాటిపై పరదా కొరకు (బయటి వారికి లోపలి దృశ్యం కనిపించకుండా ఉండేందుకు) జంతువుల వెంట్రుకలతో చేసిన దుప్పట్లు కప్పబడి ఉండేవి. ప్రతి గది పొడవు సుమారు ఐదు మీటర్లు, వెడల్పు నాలుగు మీటర్లు ఉండేది; వరండా వెడల్పు సుమారు మూడున్నర మీటర్లు ఉండేది. పైకప్పులు ఎంత తక్కువ ఎత్తులో ఉండేవంటే, చేతిని పైకి ఎత్తితే పైకప్పును సులభంగా తాకవచ్చు. అతా ఉల్లేఖనం మేరకు సయీద్ బిన్ ముసయ్యిబ్ ఆ గదులను (పునర్నిర్మాణం కోసం) కూల్చివేసిన రోజు ఇట్లన్నారు: అల్లాహ్ సాక్షిగా! ఆ గదులను అలాగే వాటి అసలు స్థితిలో వదిలేసి ఉంటే బాగుండునని నేను కోరుకున్నాను. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతటి సాదాసీదా జీవితంతో మరియు అతి స్వల్ప వస్తువులతో సరిపెట్టుకున్నారో ప్రజలు ప్రత్యక్షంగా చూసేవారు. హ[జత్ అబూ ఉమామా (రజి) కూడా ఇలా అన్నారు. ఆ గదులను అలాగే వదిలేసి ఉంటే ఎంత బాగుండేది! అప్పుడు ప్రజలు భవనాలు నిర్మించడంలో హద్దులు మీరకుండా కొంత తగ్గేవారు.

హ[జత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు ప్రవచిస్తున్నారు: ఆలోచించండి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రవక్తుత్వ ప్రకటనపై వేలాది ప్రమాదాలు ఎదురైనప్పటికీ, మొదటి నుండి చివరి శ్వాస వరకు ఎంతటి ధైర్య

స్థైర్యాలతో నిలకడగా, స్థిరంగా నిలబడ్డారో! సంవత్సరాల తరబడి విజయానికి పూర్తి నైరాశ్యాన్ని కలిగించేవి, రోజురోజుకూ పెరుగుతూ పోయే లాంటి శ్రమలను, బాధలను వారు అనుభవించాల్సి వచ్చింది. వాటి పై ఓర్పు వహించడం వల్ల ఎలాంటి ప్రాపంచిక ప్రయోజనమూ లభిస్తుందనే భావన ఊహకు కూడా అందేది కాదు. ఆ తర్వాత, సుదీర్ఘ కాలం తర్వాత ఇస్లాంకు విజయం లభించినప్పుడు, ఆ సంపద, ప్రాభవం కలిగిన రోజుల్లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి నిధిని సమకూర్చుకోలేదు, ఎలాంటి భవంతులనూ నిర్మించుకోలేదు. బదులుగా, ఏది వచ్చినా అదంతా అనాథలు, నిరుపేదలు, విధవరాళ్లు, అప్పులపాలైన వారి సంక్షేమం మరియు పరామర్శ కొరకే ఖర్చవుతూ ఉండేది. వారు ఎన్నడూ ఒక్క పూట కూడా కడుపునిండా భోజనం చేయలేదు.

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా గారింట దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరుపు చర్మంతో చేయబడినదై ఉండేది, దానిలో ఖర్జూరపు నారలు నింపబడి ఉండేవి. హజ్రత్ హఫ్సా రజియల్లాహు అన్హా గారింట ఉన్నితో చేసిన ఒక కంబళి ఉండేది, దాన్ని ఆమె రెండు మడతలుగా వేసేవారు. ఒక రాత్రి ఆమె దాన్ని పొరపాటున నాలుగు మడతలుగా వేశారు. దాంతో ఉదయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: దాన్ని మునుపటి వలె అలాగే ఉండనివ్వు, ఎందుకంటే దాని మెత్తదనం రాత్రి వేళ నమాజ్ (తహజ్జుద్) ఆచరించడంలో నాకు ఆటంకంగా మారుతోంది. ఇక్కడ ఆటంకం అంటే నిద్ర రావడం అని కాదు, పరుపుపై నిలబడి నమాజ్ చేసేటప్పుడు శరీర సమతుల్యత మరియు ఆరాధనలో లభించే ఆనందాన్ని అనుభవించడంలో తేడా రావడం అని అర్థం. హజ్రత్ ఆయిషా (రజి) ఉల్లేఖనం ప్రకారం ఇళ్లలో దీపాలు ఉండేవి కావు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజ్దాలు చేసేటప్పుడు చేతితో నొక్కి చెప్పేవారు, దాంతో నేను నా పాదాలను ముడుచుకునే దానిని. వారు లేచేటప్పుడు నేను వాటిని చాచేదాన్ని. హజ్రత్ అబ్దుల్లాహ్ మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజియల్లాహు అన్హుమా ఇట్లు ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చాపపై పడుకున్నారు, దాని గుర్తులు వారి శరీరంపై పడ్డాయి. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఏడ్చేశారు. ఫార్స్ చక్రవర్తి కిస్రా మరియు రోమన్ చక్రవర్తి కైసర్ పట్టు వస్త్రాల మీద నడుస్తున్నారు, కానీ మీ పరిస్థితి ఇలా ఉందని అన్నారు. దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు. ఏడవకండి! వారికి ఈ ప్రపంచం దక్కింది, మనకు పరలోకం దక్కనుంది. నా ఉదాహరణ మరియు ఈ ప్రపంచం ఉదాహరణ ఎలా ఉందంటే, ఒక బాటసారి ఒక చెట్టు నీడన కాసేపు ఆగి, ఆ తర్వాత తన ప్రయాణాన్ని కొనసాగించినట్లుగా ఉంది. హజ్రత్ ఉమర్ (రజి) ఒక పైగదిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక గోనె సంచి లేదా ఖర్జూరపు పీచుతో చేసిన చాప మీద పడుకుని ఉండగా చూశారు, దాని గుర్తులు వారి ప్రక్కలపై పడి ఉన్నాయి. వారి తల కింద ఖర్జూరపు నారతో చేసిన తలగడ ఉంది. అది చూసి ఆయన ఏడ్చేశారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇదే మాటను పునరుద్ఘాటించారు. వారికి లౌకిక ప్రపంచం లభించిందని, మనకు పరలోకం లభించిందని నువ్వు సంతోషించడం లేదా? హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కూడా ఈ సంఘటనను ప్రస్తావిస్తూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాటలను ఇలా వివరించారు. నేనొక ప్రయాణికుడి లాంటివాడిని ఎండలో ఒంటెపై ప్రయాణిస్తూ ఒక చెట్టు నీడన విశ్రాంతి తీసుకుని, చెమట ఆరిపోగానే వెంటనే ముందుకు సాగిపోయే బాటసారి లాంటివాడిని.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితం గురించి రాసిన వివరణ సారాంశం ఇలా ఉంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంపద యుద్ధ ధనాన్ని పంపిణీ చేయడంలో ఎంత జాగ్రత్తగా, నిష్పాక్షికంగా ఉండేవారంటే హజ్రత్ ఫాతిమా (రజి), హజ్రత్ అలీ (రజి) దానికి అర్హులు అయినప్పటికీ, భవిష్యత్తులో వచ్చే పాలకులు లేదా రాజులు ప్రజల సంపదను తమ స్వంత ప్రయోజనాల కోసం ఉపయోగించడం సమర్థనీయం అని భావించకూడదనే ఉద్దేశంతో వారికి ఏ సేవకున్నీ కేటాయించలేదు. హజ్రత్ అలీ (రజి) తెలిపిన వివరాల ప్రకారం, హజ్రత్ ఫాతిమా (రజి) వివాహ కానుకలలో కేవలం ఇవే ఉన్నాయి: ఒక పట్టు దుప్పటి, ఖర్జూరపు నారలు నింపిన చర్మపు పరుపులా, రెండు పిండి విసురుకునే చక్రాలు, ఒక నీటి సంచి మరియు రెండు మట్టి కుండలు. హజ్రత్ ఆయిషా మరియు హజ్రత్ ఉమ్మె సల్మా రజియల్లాహు అన్హుమా ఆ గదిని మట్టితో అలకడం, ఖర్జూరపు నారతో చేసిన రెండు మెత్తలను సిద్ధం చేయడం, అలాగే వచ్చిన వారికి ఖర్జూరాలు, ద్రాక్ష మరియు తియ్యటి నీటిని అందించాం. ఇంకా ఆమె ఇట్లనిరి. మేము హజ్రత్ ఫాతిమా గారి వివాహం కంటే అత్యంత ఉత్తమమైన మరియు సాదాసీదాగా జరిగిన వివాహాన్ని మరెక్కడా చూడలేదు.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన జీవిత చివరి కాలం లో రాజుగా ఉన్నప్పటికీ, వారెలాంటి ప్రాపంచిక ప్రయోజనాన్ని పొందలేదు. తమకంటూ ఎలాంటి స్థిరాస్తులనూ

సమకూర్చుకోలేదు, వాటిని వారసత్వంగా ఇతరులకు బదిలీ చేయలేదు. వారు మరణించే వరకు కూడా వారి గృహావసరాల నిమిత్తం వారి కొన్ని వస్తువులు తాకట్టు పెట్టబడి ఉన్నాయి. యుద్ధంలో లభించిన సంపద నుండి హజ్రత్ ఫాతిమా (రజి) ఒక దాసీని కోరినప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు. ఈ సంపద నాది కాదు, అల్లాహ్‌ది. కనుక నువ్వు అల్లాహ్‌ను స్మరించుకో, దాసీ కావాలనే ఆలోచనను విడచిపెట్టు. అస్వద్ ఇట్లు తెలిపిరి: హజ్రత్ ఆయిషా (రజి) ఇలా చెప్పారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటి పనులలో కుటుంబ సభ్యులకు సహాయ పడేవారు, నమాజ్ సమయం కాగానే నమాజ్ కొరకు బయలు దేరేవారు. హజ్రత్ హసన బిన్ ఖాలిద్, హజ్రత్ సవాద్ బిన్ ఖాలిద్ (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గోడను బాగుచేయడం చూసి, వారికి తమ చేతులతో సహాయం చేశారు. హజ్రత్ ఆయిషా (రజి) ఇలా చెప్పారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇతరుల లాంటి సామాన్య మానవులే. వారు తమ బట్టలను తామే శుభ్ర పరుచుకునేవారు, మేక పాలు పిండేవారు, తమ పనులను తామే స్వయంగా చేసుకునే వారు. అవిశ్వాసులు ఇలా అనేవారు. వీరు ఎలాంటి ప్రవక్త? అందరిలాగే ఆహారం తింటాడు, బజార్లలో నడిచి తిరుగుతాడు. అయినప్పటికీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ వినయాన్ని, నిరాడంబరతను అలవర్చు కున్నారు, అహంకారం నుండి దూరముండాలని ఆచరణాత్మక బోధనను అందించారు. హజ్రత్ అబూ హురైరా (రజి) ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ ఏ ప్రవక్తను పంపినా, వారు మేకలను మేపకుండా ఉండ లేదు. నేను కూడా కొన్ని డబ్బులకు బదులుగా మక్కా వాసుల మేకలను కాచాను. పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథంలోని ఖసస్ అధ్యాయపు 28,29 సూక్తులలో హజ్రత్ మూసా (అ) కూడా కూలీకి పని చేశారని ప్రస్తావించబడింది. వ్యాఖ్యాతలు మరియు సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షా గారు స్పష్టం చేస్తూ ఖరారిత్ అనేది ఖీరాత్‌కు  బహువచనం. ఇది నాలుగు రతుల వెండికి సమానమైన దిర్హమ్ యొక్క భాగం. అనగా అది కూలీయే తప్ప వేరే ప్రాంతం పేరు కాదు. అల్లామా బుర్హానుద్దీన్ హలబీ కూడా ఇదే విషయాన్ని రాశారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ బాల్యాన్ని అనాథగా నిస్సహాయ స్థితిలో గడి పారు, మేకలను మేపారు. ప్రవక్తలతో పాటు పేదరికాన్ని ఉంచడానికి ప్రధాన కారణం వారిలో అహంకారం తలెత్త కుండా ఉండటమే. ఒకసారి అడవి గుండా వెళుతున్నప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ఒక చెట్టు తీపి పండ్లను తినమని చెప్పి, తాను మేకలను మేపేటప్పుడు ఈ పండ్లనే తినేవాడినని గుర్తుచేసుకున్నారు. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. రోమ్ మరియు ఇరాన్ ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినప్పటికీ, విదేశీ రాయబారులు రాకపోకలు సాగించినప్పటికీ, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడూ ఎలాంటి సేవకుల సైన్యాన్ని గానీ, నౌకర్లను గానీ పెట్టుకోలేదు. బదులుగా ఇంటి పనులను తామే స్వయంగా చేసుకునేవారు. ప్రపంచానికి రాజై ఉండి కూడా నిరాడంబరతను అవలంభించడం, లక్షలాది రూపాయలను ప్రజలలో పంచిపెట్టి స్వయంగా ఇంటి పని చేసుకోవడం కేవలం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరుల ప్రత్యేకత మాత్రమే.

ఖుత్బా ముగింపులో బాధితులైన అహ్మదీయుల కొరకు ప్రత్యేకంగా దుఆలు చేయాల్సిందిగా హజూరె అన్వర్ అయ్యదహల్లాహు తఆలా బిన్సర్హిల్ అజీజ్ ఉద్బోధించారు. అక్కడ స్వార్థపరులు, ఉగ్రవాద మూకలు అహ్మదీయు లపై అరాచకాలు సాగిస్తున్నారు, ప్రభుత్వ అధికారులు వారికి అండగా నిలుస్తున్నారు, న్యాయమూర్తులు మౌల్వీల భయంతో బెయిళ్ళు ఇవ్వడం లేదు, ఆయా ప్రాంతాల్లోని వారి కోసం ప్రార్థించండి. ఇలాగే మలేషియాలో కూడా అహ్మదియ్యా జమాఅత్‌కు వ్యతిరేకంగా పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయని, మసీదులపై దాడులు జరుగుతున్నాయని పేర్కొంటూ, అల్లాహ్ తఆలా మలేషియాలోని అహ్మదీయులను కూడా తన రక్షణ, అభయంలో ఉంచుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -